క్లుప్తంగా

మరమ్మతుకు గురైన నీటి శుద్ధియంత్రం



గార్ల: గార్లలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో 2ఏళ్ల నుంచి పాఠశాలలోని నీటిశుద్ధి యంత్రం మరమ్మతుకు గురవడంతో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి బాలికలకు బయటి నుంచి మినరల్ వాటర్ క్యాన్లు కొనుగోలు చేసి తాగు నీటిని అందిస్తున్నారు. అధికారులు స్పందించి నీటి శుద్ధియంత్రానికి మరమ్మతులు చేపట్టి పాఠశాలలో బాలికలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని బాలికల తల్లితండ్రులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



గార్ల: మండలంలోని మర్రిగూడెం వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బానోతు హరిప్రియ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ శివాజీచౌహాన్, ఆలయ కమిటీ చైర్మన్ అమర్‌చంద్, రాధాకృష్ణ, భూక్యా రాములు, కోట ఉత్తరయ్య పాల్గొన్నారు.

విరాళం అందజేత



పెద్దవంగర: ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని అవుతాపురం గ్రామంలో గణేష్ మండపం నిర్మాణానికి రూ.40వేల నగదును స్థానిక విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులకు శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, మహేందర్, మధు, సంపత్, అఖిల్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పుల్లయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈమేరకు ఆదివారం బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల నాయకులు పరామర్శించి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, నీలం దుర్గేష్, సర్పంచ్ సారయ్య, శ్రీరామోజు మహేశ్వరాచారి పాల్గొన్నారు.

భూమి పూజ



మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈపూజలో సంఘం పెద్దలు వేంపల్లి వెంకటయ్య, బుర్ర రామస్వామి, కారింగుల శ్రీహరి, దాసు, శ్రీనివాస్, కృష్ణకాంత్, వేమన, సాగర్ పాల్గొన్నారు.

గ్రామానికి వైకుంఠరథం బహూకరణ



బయ్యారం: బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987–1988 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పుట్టిన ఊరిపై మమకారంతో రూ.2.50 లక్షల వ్యయం వెచ్చించి వైకుంఠరథాన్ని ఆదివారం గ్రామస్తులకు అందజేశారు.

సన్మానం



దంతాలపల్లి: మండల కేంద్రంలో గల అక్షర ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఎరనాగి సుకన్యకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడంతో ఆదివారం మానుకోట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆమెను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ యాకేష్ ఉపాధ్యాయులు అభినందించారు.

వీరవనిత చాకలి ఐలమ్మ

మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు



తొర్రూరు: నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



నెహ్రూ సెంటర్: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు





కేసముద్రంవిలేజ్‌లో..

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆమె చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎంతో మందిలో స్ఫూర్తి నింపి, చైతన్యాన్ని రగిలించిన ధీశాలి ఐలమ్మ అన్నారు. రైతు కూలీలను ఏకం చేసి ఉద్యమానికి ఊపిరందించిందన్నారు. 1940–44 మధ్య కాలంలో నిజాం నవాబు ఉస్మాన్ అలీఖాన్ అనుచరుడు విస్నూర్ దేశ్‌ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డి రజాకార్ల అండదండలతో సాగించిన అకృత్యాలు, ఆగడాలను ఎదిరించి నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్



కురవి: నివాళులర్పిస్తున్న నాయకులు



గూడూరు: నివాళులర్పిస్తున్న చాకలి కులస్తులు



దోర్నకల్‌లో..



గార్ల: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో..



మరిపెడ రూరల్: అబ్బాయిపాలెంలో..



పెద్దవంగరలో..



చిన్నగూడూరు: మండల కేంద్రంలో..

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



మహబూబాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

- ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్

మహబూబాబాద్: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం శివారులోని బాలాజీ గార్డెన్‌లో ఆదివారం ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్ అంతా ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉంటుందన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులదేనని అంత గౌరవం ఉందన్నారు. విద్యార్థులు జీవితాంతం గురువులను గుర్తు పెట్టుకుంటారన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలన్నారు. విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు జయప్రకాష్, యాకాంతం, అప్పారావు, భూపాలరావు, బిల్లా మల్లారెడ్డి, వరమాత్మాచారి, శంభారెడ్డి, భూపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గూడూరు: ఏపూరులో గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాసంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

గూడూరు: పేదలపాలిటీ పెన్నిధిలా ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని ఏపూరు గ్రామంలో ఆదివారం గృహలక్ష్మి పథకంలో మంజూరైన ముగ్గురి ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక, నాయకులు వాంకుడోతు కతార్‌సింగ్, జలగం సంపత్‌రావు, రామన్ననాయక్, కాల్వాని వేణుమాధవ్‌రెడ్డి, రహీంపాష గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ..

కురవి: మండలంలోని నేరడ గ్రామ మాజీ సర్పంచ్ భూక్య హచ్యానాయక్ తండ్రి భూక్య వెంకట్రాం ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు ఆదివారం నేరడ శివారు బంగ్యాతండాలో మృతుడి చిత్రపటానికి కురవి జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ శ్రీను, నాయకులు బండి లక్ష్మారెడ్డి, ఐలి నరహరి పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న, మృతిచెందిన కుటుంబాలను ఆదివారం కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ పరామర్శించారు. గూడూరులో రుద్ర తిరుపతి, పిట్టల సుభద్ర, బ్రాహ్మణపల్లి శివారు ఐప్పల్‌తండాలో ఇటీవల మృతిచెందిన బానోతు లచ్చీరాం, మచ్చర్లలో అవుల వెంకన్న కుటుంబాలను పరామర్శించి, ఖర్చుల నిమిత్తం డబ్బులు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కత్తి స్వామి, నాయకులు మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రసూల్, ఎలమందల శ్రీనివాస్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి

నర్సింహులపేట: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని కేవీపీఎస్ జిల్లా నాయకుడు మందుల యాకూబ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఎక్కువగా గిరిజన తండాలు, ఎస్సీ కాలనీలు ఎక్కువగా ఉన్నాయని, వైద్యసిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు కరువైందని తెలిపారు. మండలంలో పీహెచ్‌సీ లేదన్నారు.

ముత్యాలమ్మకు బోనాల సమర్పణ



దోర్నకల్: ఉయ్యాలవాడలో బోనాల వేడుకలు



మహబూబాబాద్ రూరల్: ముత్యాలమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు

దోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో ఆదివారం మహిళలు ముత్యాలమ్మతల్లికి బోనాలు చెల్లించుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో ఊరేగింపు నిర్వహించి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ సున్నా జయలక్ష్మిజగన్, ఎంపీటీసీ సభ్యులు సున్నా మల్లికార్జున్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సున్నా రమణ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: శ్రావణ మాసం ఆఖరి ఆదివారంను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పాత, కొత్త బజారుల్లో గల ముత్యాలమ్మ తల్లుల దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

రంగాపురంలో..

బయ్యారం: మండల కేంద్రంలోని బయ్యారం, రంగాపురంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పెద్దిరెడ్డి

కురవి: గ్రామాలకు సీసీ రోడ్లతో మహర్దశ వచ్చిందని బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో డీఎస్ రెడ్యానాయక్ సహకారంతో సీఎం సీడీఎఫ్ నిధులు రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బజ్జూరి జ్యోత్స్న వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ లింగన్న, నాయకులు వీరమల్లు, వెంకటరెడ్డి, వెంకన్న, నాగన్న, సోమప్ప పాల్గొన్నారు.


ఆలయ కల్యాణ మండపం ప్రారంభం



వ్రతం నిర్వహిస్తున్న వేదపండితులు

గార్ల: గార్ల సమీపంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో దాతలు రూ.15లక్షల వ్యయంతో నిర్మించిన నూతన శ్రీనివాసమ్ కల్యాణ మండపంను వేదపండితులు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వేదపండితులు రామాయణం రాము వేంకటేశ్వరస్వామి వ్రతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పరుచూరి కుటుంబరావు, వేమిశెట్టి శ్రీనివాస్ దంపతులు, దాతలు పరుచూరి కుటుంబరావు, విట్టంరాజు వెంకటేశ్వరరావు, నుంకర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసగిస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న శ్రీమాన్

తొర్రూరు: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసగిస్తోందని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో బీజేపీ యువ మోర్చా ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీజేపీ రూరల్ అధ్యక్షుడు బి.సురేష్ ఆధ్వర్యంలో యువజన మోర్చా కమిటీలను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొండ రాజు, ప్రధాన కార్యదర్శులుగా బేతమల్ల దీపక్, కొమ్ము రేవంత్, ఉపాధ్యక్షులుగా బండారి సాయి, కొమ్ము రాజులు ఎన్నికయ్యారు. అనంతరం శ్రీమాన్ మాట్లాడుతూ.. బీజేపీకి బలం యువతరమేనని, వారిలో దేశభక్తిని పెంపొందించడమే పార్టీ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా నోటిఫికేషన్లు వెలువరిస్తుందని, లీకేజీలతో పరువు తీసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మరికుంట్ల శివప్రసాద్, సంతోష్‌లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు

తొర్రూరు: పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలని ఆర్‌బీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు రామసహాయం కిషోర్‌రెడ్డి అన్నారు. మట్టి విగ్రహాల రూపకర్త మల్యాల మురళి ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి గణపతులను ఆదివారం డివిజన్ కేంద్రంలో ఆర్‌బీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు కిషోర్‌రెడ్డి ప్రారంభించారు. వినాయకున్ని మట్టితో తయారు చేసి పూజించడం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, అందరి ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి ఉప సర్పంచ్ నల్లురి రామలింగం, స్థానికులు ప్రజాపతి ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

దంతాలపల్లి: గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపాడు. మండలంలోని రామవరం గ్రామంలో పాండవుల సోమయ్య అనేవ్యక్తి ప్రభుత్వ నిషేధిత గుడుంబా అక్రమంగా విక్రయిస్తున్నాడని పక్క సమాచారంతో అతని ఇంటిలో సోదాలు నిర్వహించగా 10లీటర్ల గుడుంబా దొరికిందన్నారు. గుడుంబాను స్వాధీనం చేసుకొని సోమయ్యపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

సంక్షిప్త సమాచారం

బీసీ గర్జనకు తరలిన నాయకులు



కేసముద్రం: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సరూర్ నగర్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బీసీ గర్జనకు ఆదివారం మండల కేంద్రం నుంచి బీసీ సంఘం నాయకులు బస్సుల్లో తరలివెళ్లారు. ముందుగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చందాగోపి, లింగాల పిచ్చయ్య, రాపోలు శ్రీనివాస్, కముటం స్వామి, సింగంశెట్టి ఏకాంతం, తదితరులు పాల్గొన్నారు

అధికారంలోకి తీసుకురావడానికి కృషి



మహబూబాబాద్ రూరల్: ఏఐసీసీ తరఫున తెలంగాణలో చేయాల్సిన పార్టీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్‌గా కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్‌ను నియమిస్తూ ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ.. తన నియామకం కోసం కృషి చేసిన సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, మాణిక్ రావు ఠాక్రే, భట్టి విక్రమార్క, రోహిత్ చౌదరి తదితరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తన పైన నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను తప్పకుండా నెరవేరుస్తానని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శివ



గూడూరు: మండల కేంద్రానికి చెందిన హెచ్.శివను నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి ఆదివారం నియామక పత్రం అందించారు.

ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా లాజర్



దోర్నకల్: ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా చిలుకోడుకు చెందిన రాగం లాజర్‌ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి కుమార్ ఆదివారం ప్రకటించారు.

వెయిట్‌లిఫ్టర్‌కు సన్మానం



దోర్నకల్: దోర్నకల్‌కు చెందిన సీనియర్ వెయిట్‌లిఫ్టర్ మండ లోజు సుధాకర్ ఆదివారం గుంటూరులో ఘన సన్మానం పొందారు. గుంటూరుకు చెందిన విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో నిర్వహించిన జాతీయ లెజండరీ పురస్కారాలు–2023 కార్యక్రమంలో సన్మానించారు.

టికెట్ కోసం దరఖాస్తు



దోర్నకల్: దోర్నకల్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు బీజేపీ నాయకుడు కర్నావత్ వెంకన్న ఆదివారం పార్టీ అధిష్ఠానానికి దరఖాస్తు చేసుకున్నాడు.

దంతాలపల్లి: మండలం దోర్నకల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉమ్మడి నర్సింహుల పేట మండలానికి చెందిన ఉస్మానియ యూనివర్సిటీ ఉద్యమకారుడు డాక్టర్ లూనవత్ నెహ్రూ ఆదివారం పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు.

రంగారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ రూరల్: బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రామసహాయం రంగారెడ్డిని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా రంగారెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశాడు.

మహాసభను విజయవంతం చేయాలి



కేసముద్రం: మండల కేంద్రంలో ఈనెల 17న జరగనున్న పీవైఎల్ జిల్లా రెండో మహాసభను విజయవంతం చేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పీవైఎల్ జిల్లా మహాసభల కరపత్రాలను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా యాకయ్య మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల రంగయ్య, కోట గంగరాజు, జంపాల రాంప్రసాద్, బాలు పాల్గొన్నారు.